టెండర్ నెం. 16 దరఖాస్తు వెల రూ॥ 250/-

ఓం సాయి శ్రీ సాయి జయజయసాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రిజిష్టర్ నెం. 646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060
ఫోన్ నెం: 040-24066566,24166566
www.saisansthan.in

## శ్రీ సాయి బాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుట కొరకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా కొరకు సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ॥ 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో **తేది. 24.03.2024 ఆదివారము సా॥.6:00 గంటల లోపు** సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. తేది. 25.03.2024 **సోమవారము సా॥.5:00 గం॥**లకు టెండరు తెరవబడును. ఈ టెండర్లు, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో,దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుటకు **తేది.01.04.2024 నుండి తేది.31.03.2025** ఒక సంవత్సరము పాటు (12 నెలలు) ఫిక్స్‌డ్ ధరపై తయారుచేయవలెను.
3. శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుట అవసరాని బట్టి సరఫరా చేయవలెను.
4. డ్యామేజ్ అయిన శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా తిరిగి వాపస్ తీసుకొనవలెను.
5. కోరిన నాణ్యత ప్రమాణము లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన సరఫరాను తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో వెంటనే తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణీకి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.

6. సరఫరాదారులు, కోట్ చేస్తున్న శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుటలో ధర, సంచులు, సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జిలు మరియు ఇతర ఏదెనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి.
7. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన వెంటనే , సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్ సరఫరా చేయవలెను.
8. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలను సరి చూసుకొని, శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్ సరఫరా చేసి సరఫరా అందినట్టుగా ట్రస్ట్ సిబ్బంది నుండి తగిన రశీదు / DC పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత 24 గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేసి సరఫరా ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు / DC తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన మూడు పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పైకము మొత్తము చెల్లించబడుతుంది.
10. సంస్థాన్ ట్రస్ట్ వారిచే చెల్లింపులకు నిబంధనల ప్రకారము, ఏవైన ప్రభుత్వ పన్నులు మినహాయించబడుతుంది.
11. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము సంస్థాన్ అవసరము బట్టి నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం ధరలో 10% ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.
12. నిర్దేశించిన రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయలేక పోయినచో సరఫరా సంస్థ వారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసె అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.
13. GST మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ యొక్క GST రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ మరియు PAN నెంబర్ కాఫీని జతపరచవలెను.
14. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదైనా ఇతర చట్ట విరుద్దమైన విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా

సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో ఈఎండిసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.

15. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.

16. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

17. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

18. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ॥ 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చారిటి దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

19. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తుల రుసుం కొరకు రూ॥ 250/- (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ ద్వారా ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చారిటి దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తుతో జతపరచవలసి ఉంటుంది.

20. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను ఆమోదింపబడవు.

21. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్ దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.

22. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్దుడై శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయగలమని సంస్థకు హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

23. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

24. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు  లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

25. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

26. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ ఏజన్సీలు- సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలువున్న వారు  ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గం

ఓం సాయి　　　　　　　　　　శ్రీ సాయి　　　　　　　　　　జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రి.నెం.646/92)

దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060

ఫోన్: 24066566

www.saisansthan.in

## శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుట కొరకు టెండర్ దరఖాస్తు.

ఏజెన్సి యొక్క యజమాని/ పాస్ సైజు ఫోటో

1. సంస్థ పేరు :
2. చిరునామా :
3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ __________________________
   అకౌంట్ దారుని పేరు ____________________________________________
   బ్యాంక్ పేరు _____________________________

**బ్యాంక్ బ్రాంచ్ పేరు ______________________**

**IFSC Code. __________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయుట విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం :

# శ్రీ సాయిబాబా వారి ఫోటో ఫ్రేమ్స్ సరఫరా చేయు వివరముల పట్టిక.

**(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదెనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).**

| క్రమసంఖ్య | వివరములు | యూనిట్ | పేర్కొనబడిన ధర |
|---|---|---|---|
| 1. | MDF బోర్డు, సైజ్ 10x8<br>12mm thickness<br>( ఫ్రేమ్‌లోని మెటల్ షీట్ సైజ్<br>6x8 ) | ఒక ఫ్రేమ్ | |

Signature of competent authority

with stamp and seal